విజయవాడ, మద్రాసు పీలుపు

కవిరాజ్
పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచ
ప్రసిద్ధి గాంచిన
నవరత్న కల్ప
కని పెట్టినవారు

ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతి నెల పర్యటించెదరు

వారిని దిగువచోట్ల చూడండి:
విజయవాడ: ప్రతి నెల 12, 13 తేదీలలో కెల్‌కిమ్ హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్: 236.
మద్రాసు ప్రతి నెల 14, 15 తేదీలలో అంబాసడర్ హోటల్, 151, మౌంట్ రోడ్ ఫోన్: 86923.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి
పై షెడ్యూలు గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకొండి.
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు.

నవరత్న - కల్ప వాడండి

అది పక్షవాతము, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
తీగెల జబ్బులకు ఆమోఘ నివారిణి:
గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణకుంఠంగమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.
ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.
రాజమండ్రి, హైద్రాబాద్, ఢిల్లీ, బెంగుళూరు, మైసూరు, కోయంబత్తూరు, మధుర, సేలం, కాలికట్, కొట్టాయం, ఎర్నాకులంలలో పర్యటించెదరు. క్యాంపులు అడ్రెసుకు, చిరిత క్వాటలాగుకు వ్రాయండి:
Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams: Navratna, — Phone: 401.

బి హి ష్టు!

ఎంతో కాలంనుంచి నిలిచి పోయి నా 'కుమారి' 'Tabs' శీఘ్రంగా తిరిగి శక్తి పర్చును. Plain రు. 3/- Special రు 5/- Extra-Special రు8/- (వి. పి. అదనం)

Mrs. DEREE, F.D.S. (M.A.)
Calcutta-40.
Stockist:—
INDO MEDICAL SUPPLIES,
29, Vaidyanatha Mudali St.,
G.T., Madras.

కేశసంపదను
వృద్ధిపరచు
కాస్టరోల్
జుట్టుకు వేయతగిన అమృతం
పెంచి
కుదురుగా ఉండినది.
కేశ అంది.
10 బొన్నుల
కు సీసాలలో
లభించును.

కెమికల్ కంపెనీ లిమిటెడ్
కలకత్తా 29
టెలీగ్రామ్: 5 149, ప్రాడ్యే.
మద్రాసు - 1.


## మద్రాసు మెయిలు విజయవాడ దాటిపోయింది.

ఒక్కొక్క టెలిగ్రాఫ్ స్తంభాలన్నీ వెనక్కు నెట్టుతూ మద్రాసు సెంట్రల్‌ని నమ్మి విస్తాంది. గూడూరులో ఆగింది. రామిగా తున్న పైపైలోకి నల్లకోటు ఆసామి వచ్చి ప్రయాణీకుల టిక్కెట్లు తనిఖీచేస్తున్నారు. రామిగాడు బెంచీకింద నగం చచ్చినట్లు ఎవరికీ కనిపించకుండా ఒదిగిపోయారు. కాని, ఆ టి. టి. ఐ. గట్టివాడే. "ఏం రా టిక్కెట్టు కట్టావా?" అంటూ అరచారు. రామిగాడి ప్రాణాలు పైపైనే ఎగిరిపోయిన ట్లయినాయి. "నేదండీ! మీ కాళ్ళకి దండమెట్టుకుంటాను" అంటూ ఏడుపు అందుకున్నాడు రామిగాడు. "ఊరుకోరా" అరుచూ ఆ అధికారి రామిగాడి చెయ్యి పుచ్చుకొని స్టేషన్ వైపు నడిచారు. పెపైలోని వారందరూ "పాపం! చిన్నవాడు. అయితేమటుకు అధికారులకు దయవుంటే ఎలాగు?" అన్నారు. అదే ట్రయిన్‌లో, సెకండు క్లాసులో రామివరావు, అతని భార్య, కుమార్తె వున్నారు. 9 సంవత్సరాల అనూ టి. టి. ఐ. ని, రామిగాడిని చూచింది. "నాన్నారూ! టికెట్ కిలెక్కడ అ కుర్రజ్జీ ఎందుకు లాక్కెత్తుతానాడు?" అని తండ్రిని అడిగింది. "వాడికి టిక్కెట్టు లేదమ్మా! డబ్బిచ్చి టిక్కెట్టు కొనండి బండి ఎక్కకూడదు" అని అనూకు సమాధానమిస్తూ, భార్యవైపు తిరిగి "అయినా ఈనాటి గుంట వెదవలు ఇంటిదగ్గర ఏడుండకు రైళ్ళలో వేషాలు. వీళ్ళకి దయచూపరాదు" అన్నారు. తండ్రిమాటలు విన్నాక ఆ కుర్రాడిని ఏం జేస్తారో అన్న భావం ఎక్కువయింది అనూకి. "వాడి నేం చేస్తారండీ!" అనడిగింది తండ్రిని. "ఏం చేస్తారా? నాలు గైదు దినాలు జైల్లో వుంచి వదిలేస్తారు. గవర్నమెంటు మాత్రం వీళ్ళని ఎన్నాళ్ళని పోషిస్తుంది!" అన్నారు. వాడంటే నాన్నగారికి ఎందుకా అంత కోపమనుకుంది అనూ. ఆ కుర్రాడి ఏడుస్తున్న ముఖమూ, తొడలకి సైగా వున్న లాగు, కిడుపు దిగని ఖనియనూ చూచి అనూ చాలా జాలిపడింది. నాన్న మీద, టికెట్ కలెక్టర్ మీద క్రింగేదా మన్నంత కోపమొచ్చింది. మరి తన మాటలు వినేటట్లు లేరు. తల్లితో చెప్తే వింటుందేమోనని "అమ్మా వాడిని మనతో తీసుకుపోదామే. జాకీని చూస్తుంటాడు. మొక్కలకు నీళ్ళు పోస్తాడు" అంది. తల్లి నవ్వుకుంటుందే మోనని ఆశతో చూచింది. "వాడే అనిగులో మిటి, మద్రాసు ఇలాంటి వాడు దొరకకపోతులే" అని తేల్చేసింది. అమ్మ "వాడిని మనము తీసికొనిపోవాలంటే వాన్తేరునించి చార్జి పుచ్చుకుంటారు అన్నారు రామవరావుగారు. ఇంటలో రైలు ప్లాట్‌ఫారమ్ దాటిపోతోంది. అనూ అనుకోకుండా రామిగాడి గురించి రెండుమ్మీటి బొట్లు రాల్చింది. రైలు రామిగాడిని దూరం చేస్తూపోతోంది. కాని, ఆ చిన్న అనూ మనసు మాత్రం వాడి దీనావస్థ మీదే పెనుగులాడుతోంది. ఛీ. అమ్మకూడా నాన్నలాగే అనుకుంది. వాడిని తనవెంట మద్రాసు తీసుకుపోయుంటే జాకీకి ఒక్కతోడు నీళ్ళుపోసేవాడు. తను ఎచ్చటికెళ్ళినా వెంట వచ్చేవాడు. తనకి ఆ కుర్రాడే తగిన పర్సనల్ అసిస్టెంటు అనుకొంది. కాని రామిగాణ్ణి ఈ సరికి రైల్లో పెట్టి కొస్తున్నారేమో! అనూ చిన్నమనసు రామిగాడి దురవస్థను తల్చుకొని దెబ్బతిన్నది.

"అమ్మా! ఆ అబ్బాయిని రైల్లోంచి విడిచి పెడేస్తారు కదూ!" అని తల్లితో అంది. జానకమ్మ తన కుమార్తె వేసిన ప్రశ్నకు చకితురాలయింది. "పిచ్చిదే వుంటారమ్మా! నొకరు కావాలంటే నాన్నతో చెప్తా నుండు" అని సర్దతోయింది తల్లి.

"వాడే అయితే మంచిదమ్మా!" ఆ చిన్నమనసు వాడినే కోరింది.

"అదేం పిచ్చే నీకు వాడు మనకి మళ్ళా ఎలా కనబడతాడని?" ఆ వెంటనే రామవరావుగారు ఒక కుర్రాడిని పనికి కుదిర్చారు. అనూకి వాడు నచ్చలేదు. తను చెప్పినమాట వాడు వినడు.

"వీడు వద్దునాన్న. పనిలోనించి తీసెయ్యి" అంది అనూ.

"అదేమిటమ్మా!" అన్నారు రామవరావుగారు భయంగా.

"నాకు వాడే కావాలి" అంటూ ఏడుపు లంకించుకొంది. అరి భగవాన్! అనుకుంటూ ఆయన కుర్చీలో కూలబడ్డారు.

రాత్రంతా అనూకి పట్టుకాలిపోయిన జ్వరం. డాక్టరు వచ్చి ఘంటఘంటకు మందులూ, ఇంజెక్షనూ ఇచ్చేరు. 'నాకు వాడేకావాలి' అన్న పలవరింతలు విన్న డాక్టరు వా డెవడండీ అని ప్రశ్నించారు.

"ఇంతకీ కారణం నేనే డాక్టర్! అనూ మాట ఆనాడు రైల్లోనే చెల్లించివుంటే ఈనాడు చికాకు వుండబోదేమో" అంటూ రామవరావు కథంతా చెప్పుకున్నారు. ఇదంతా విని డాక్టర్ "మీకు పసిపిల్లల మనస్తత్వాలు తెలీవండీ!" అని, పెదవి విరిచేసరికి భార్యభర్తలు లియపురూ డాక్టరు చేతులు పట్టుకొని మార్గ మాలోచించమని ప్రాధేయపడ్డారు.

డాక్టరు అనూ చెవిదగ్గరగా వంగి, "వాడు వస్తాడమ్మా! కిటుకు వంపాం" అన్నారు.

'నిజంగానా!' అంటూ అనూ దిగ్గునలేచి కూచింది. తలిదండ్రులకి నగం సంతోషం పట్టినట్లయింది.

ఆ మరునాడు అనూ మరి బెడ్ మీద పడుకోలేదు. అంత ఉంపరేపరులోనూ, ఏదీ పరంధాలో వాడికోసం ఎదురుచూడ మొదలు పెట్టింది. తల్లికి ఏమనినదానికీ పీలులేని పరిస్థితి అది. అనూకి రామిగాడు దూరంగా పేవ్‌మెంటుమీద కనుపించాడు. వాడా సంబరంతో ఇటు అటు ఎటుపోవడానికి తెలీక గాబరా పడ్తున్నాడు. "వాడేనమ్మా, అదిగో!" అని కేకవేసింది అనూ. రామిగాడిని ఇంటికి తీసుకొచ్చారు. అనూ మరొకమారు ఆ కుఖ్యవాడిని పరీక్షించింది. "వాడే నాన్న!" అని గెంతింది. ఇదంతా రామిగాడికి ఆయోమయంగా వుంది. భయపడిపోయి, "ఓయమ్మో, ఓ లమ్మో!" అంటూ అనడం మొదలెట్టేడు. అనూ ఒక్కసారి ఎగిరి వాడిని పట్టుకొని "భయపడకురా" అంది. "నీ పేరేమి టబ్బాయి!" అని అడిగారు రాఘవరావు.

"రామిగా దంటారు."

"భలే బాగుందిరా నీపేరు" అనూ సంతోషానికి మేరలేదు.

"నువ్వీ ఇంట్లోవుంటూ చిన్నమ్మని అడి పించాలి. దానిమాట వినాలి. నీకు ఇక్కడే తిండిపెడతాము. జీతం లిస్తాము. వుంటావా?" అని జానకమ్మ అంటూ వాడి మొగంలోకి చూచింది.

"సిత్తం". రామిగాడికిప్పుడు మన స్థయిర్యంకల్గింది. అనూకివచ్చిన జ్వరంవదలింది. రామిగాడిని తోడుకొని అనూ మేడ మెట్లెక్కుతుంటే తల్లిదండ్రుల ఆనందానికి అంతు లేకపోయింది. కాక తాళీయంగా దొరికిన రామిగాడిని కేవలం ఆ భగవంతుడే పంపించేడు అనుకున్నా రా దంపతులు.

ఆ భవంతి, గదులలో సోఫాలు, ఆవరణలోని చిన్నతోట, జాకీ-ఇవన్నీ చూస్తుంటే స్వర్గం అనుకున్నాడు రామిగాడు. లాగుకి ఐదులు నిక్కరు, జనియన్‌కి ఐదులు చొక్కా వచ్చాయి. రామిగాడు ఆ కొత్త డ్రెస్సులో వుంటే అనూకి చెప్పరాని ఆనందం కల్గేది. ఇంచుమించు ఇద్దరూ ఒకే వయసువారు. అనూ సినీమాకి వెళ్ళినా, బజారుకి వెళ్ళినా రామిగాడు జాకీతోసహా హాజరవ్వాల్సిందే. వాడి పనిప్పుడు మూడు పువ్వులు, ఆరు కాయలుగా వున్నది. అనూ మేడమీద గదిలో కూర్చుని రామిగాడికోసం ఎదురు చూస్తోంది. ఈలోగా వాడూ కాఫీ కప్పుతో సహా వచ్చాడు.

"నువ్వుకూడా పుచ్చుకో."

అబ్బేసం నేదండీ. పొద్దునే పకాలి తినేవాడిని"

ఆ మాటకర్థం తెలీలేదు అనూకి.

"అంటే ఏమిట్రా?"

"అంటే సద్దన్నం అన్నమాట.

రామిగాడికా రోజునుంచి చద్దన్నం మంజూరయింది. అనూ రామిగాడిగురించి ఇంకా వివరాలు తెల్సుకోవాలనుకొని "రామిగా! నీ దేవూరు?" అని ప్రశ్నించింది.

"మందనకాడ హరిపురం."

"మరి టిక్కెట్టు కిట్టకుండా రైలందు కెక్కావు?"

"డబ్బులు నేవుగా. ఇంటికాడ ఎవ్వరూ పెద్దయ్య తంతాడు. పెద్దమ్మ సరిగా ముద్దెట్టదు. పట్టణంలో పను దొంటాయని ఒచ్చేనిన్ను."

"టిక్కెట్టు కలక్టరు నిన్ను పట్టుకున్నాక ఏంచేసేడు?"

"రెండు రోజులు జైల్లుంచి ఒదిలేసినారు. ఆనక మళ్ళా బండెక్కి పోనాను, ఈ పాలి ఎవరూ రాసేదు."

ఇవన్నీ విన్నాక అనూకి అర్థమయింది, వాడి జీవితం వెనుక చీకటి. రామిగాడు సరిగా తింటున్నాడో లేదో, బట్టలు సరైనవి వున్నాయోలేవో - అన్నీ కావాలి అనూకి. కానురాను, ఒకరు లేకపోతే ఇంకొకరు బ్రతికలం కష్టం అనే పరిస్థితి ఏర్పడింది వా రిద్దరి మధ్య.

## 2

కాలం ఎన్నడూ ఒకే తీరున వుండదు. మానవుడు తన జీవితపరిమాణంలో కొన్నాళ్లు సుఖం, కొన్నాళ్ళు కష్టం అనుభవించాలి. ఇద్దరికీ పదునెనిమిది సంవత్సరాలు వచ్చేదాకా వారి స్నేహం బాగానేవుంది. ఆ తర్వాతే వచ్చింది చిక్కు. అనూ ఇప్పుడు యౌవనవతి, ఆమెలో యవ్వనం ప్రవేశించి ఏవేవో ఉద్రేకాలకి దారితీసింది. తగిన భాగస్వామి కొరకు ఉవ్విళ్ళూరుతోంది మనసు. అనూకి ఇంట్లో తగిన స్వాతంత్ర్యంవుంది. ఇహనేం! అమె దృష్టిలో రంగారావు మన్మథుడులా గోచరించారు. ఆ కొత్త వ్యక్తిలోని లోతుపాతులు, గుణగణాలను చర్చించడానికి అనూ పూనుకోలేదు. కేవలం ఆ వ్యక్తిలోని అందం తానే తన ఆలోచనకు ముడిపెట్టింది. తొలిసారిగా రంగారావుతో పరిచయం సినిమా హాల్లో జరిగింది. నాటినుండీ, అనూ రంగారావు అందానికీ, మాటల చతురతకీ అంకితమైపోయింది. రామిగాడు మాత్రము ఆ నాడే సందేహించాడు. ఇంటికొచ్చేక "చిన్నమ్మగారూ! ఆ దెవెలో తెలవకుండా ఆడితో మాట లేంటండీ?" అన్నాడు. అనూకి అసమయంలో వచ్చినంతకోపం ఎన్నడూ రాలేదు.

"నా ఇష్టం. నీ వెవరివో తెలుసుకొనే ఇంట్లోకి రానిచ్చేనేమిటి?" అంటూ మేడెక్కిపోయింది, రామిగాడి కేమిచెయ్యాలో పాలుపోలేదు. క్రమేణా అనూ తరచు రంగారావుని ఇంటికి ఆహ్వానిస్తూ వుండడమూ, రంగారావు వస్తుండడమూ పరిపాటయింది. రంగారావు సినీమాపాటలు పాడ్తుంటే అనూ ఒళ్లు మరచిపోయేది. రామిగాడు ఈ రీతి చూస్తూ భరించలేకపోయేవాడు. తన అనూ ఈ విధంగా మోసగించబడుతూంటే సహించలేకపోయేవాడు. మరికొన్నాళ్ళు జరిగాక, రంగారావు వచ్చేటప్పుడు రామిగాడు మేడమీద వుండటానికి వీలులేకపోయింది. ఇలాగే ఒక పాలి జయటికి పొమ్మన్నదికూడా. బాబుతోనూ. అమ్మితోనూ ఏమని చెప్తారు? అనూ మాట ఆ ఇంట్లో కు. వ. చెల్లుతోంది. అనూ ముద్దు కుమార్తె అవటం.—అమె ఆనందానికి అడ్డు రారు తలిదండ్రులు.

అనూ ప్రేమ ప్రవాహంలో రామిగాడు అడ్డువచ్చిన బండరాయిలా వున్నాడు. ప్రేమనూ తిన్నగా నానాలంటే ఆనందని ప్రక్కకు నెట్టివెయ్యాలి. రోజుకి రోజు రంగారావు అందని ద్రాక్షపండులాగ, రామిగాడు అంటిపెట్టుకుండా వున్న శత్రులాగ కనిపించారు. రంగారావుమీద ఎన్నోక్షేపలు కింటోంది. అతను లేనిదే జీవితం శూన్యం అనుకుంది. దీనికి మార్గం ఆలోచించాలి. గొప్పంటి బిడ్డ అనుకోవాలే గాని అర్థేమేటి?

రాత్రి పండ్రెండు గంటలు దాటిపోయాయి. అనూ 'మంచిసిత్రు' అని అరిచింది గదిలో నుంచి. కైటపడుకున్న రామిగాడు వీళ్ళ సంచి. కైటపడుకున్న రామిగాడు వీళ్ళ

# 'పర్యవసానం'

## చిన్నకథ

గదిలో ప్రవేశించే సరికి అనూ బైటకు వచ్చి తలుపు వేసేసి తలిదండ్రులను లేపింది. రామవరావుగారు రౌద్రాకారమూర్తులైనారు. రామిగాడిని మేడమెట్లనుంచి తోసేశారు. తిరిగి లేచి లోగామెడపట్టుకొని గేటవతలకు గెంటి తలుపులు వేసేశారు. పాపము! రామిగాడు అనిత రాత్రిలో, ఆ మహానగరంలో ఎచ్చటికి పోయాడో, ఎవయ్యాడో— అనూకే అవుసరం లేనప్పుడు ఇంకెవరికుంటుంది?

"వెరీ గుడ్, అనూ! బాలా నేర్పుతో అవరోధాన్ని తొలగించేవు. మనిద్దర మీ క్షణం నుంచి జంట పక్షులం."

అని రంగారావు అంటున్న మాటలు వినే సరికి అనూ ఉప్పొంగిపోయింది.

"బాను కానీ, సినీమాకి రెడీ అవాలి. సరిగ్గా ఐదున్నరకి వస్తాను. నెకెలెవ్ పెట్టుకో మరచిపోకుండా."

పిక్చరయి పోవటంతోపాటు పదిఘంటలు కూడా అయిపోయింది. ఇద్దరూ టాక్సీలో కూర్చున్నారు.

"ఇకెటు పోతున్నాం రంగా" దారి కొత్తగా కనబడటం మూలాన అనుమానంగా అన్నది అనూ.

"మా ఇంటికి. ఈరాత్రికి అచ్చట వుండిపో. ఉదయాన్నే మీ ఇంటికి దిగబెట్టేస్తానుగా!"

అనూకి ఒక్కసారి భయమూ, తొట్రుపాటూ జనించాయి.

"ఒద్దు రంగా! నా మాటవిను. ఈ రాత్రి సమయంలో వద్దు."

"మరేం పర్వాలేదులే!" ఆ మాటల్లోవున్న నిర్లక్ష్యత, ముభావమూ గ్రహించి అదిరిపోయింది అనూ.

టాక్సీ ఏయే తోవలిని వచ్చిందో, ఎలా వచ్చిందో - అంతా - అయోమయంగా వుంది. టాక్సీ ఆగింది.

"ఈ సందులో నా ఇల్లు." అనూ మాట్లాడ్డానికికూడా సాహసించలేకపోయింది.

"ఇది సందు. సందులోని ఇల్లు ఇది." అంటూ రంగారావు పెటకారంగా నవ్వారు. అనూ నగం చచ్చిపోయింది. రంగారావు ఎంత తనను నమ్మించి మోసం చేసేడో ఇప్పుడర్థమైంది. రామిగాడు స్మృతి పథంలోకి వచ్చాడు. అనూకి దుఃఖం పొర్లుకొచ్చినా ధైర్యం తెచ్చుకుంది.

"రంగా! ఏమి టిదంతా! నా కేదో భయంగా వుంది. ఇంటికి పోతాను." సమ్మోహనంగా రంగా సిగరెట్ పొగ వదల్తూ మరోనారి నవ్వారు. "మామూలుగా ఇంటికి పోదా మనుకున్నావా?" "ఏ వింత చేయదలచుకోలేదు. నమ్మించి మోసగించావు. అ బల నని అవకాశం ఎంచుకున్నావు. ఏదో చదువుకున్న వాడివి, జ్ఞానవంతుడని అనుకొని నా తెలివి తక్కువ నిరూపించుకున్నాను. నీవించి తురకు నా ప్రాణానికి ప్రాణమైన రామిగాడికి అన్యాయం చేసేను" అంటూ ఏడ్చింది.

"అదంతా సరేకాని ఆ నగలిక్కడపెట్టు" రంగా మాటల్లో గాంభీర్యం ఉట్టిపడింది.

"పెట్టను."

"పెట్టవూ?" అంటూ అనూ మెడ పట్టుకున్నాడు.

వెనుకనుంచి తలుపు తెరిచిన ధ్వని, దన్ మన్న శబ్దం ఒకేసారి జరిగి పోయాయి. రంగా దెబ్బతిని ఆ అంటూనే నేలమీద రాలిపోయాడు. అనూ ఆ దృశ్యం చూడలేక కెవ్వున కేకవేసి ఆ మూడవ వ్యక్తిని చూచి ఆశ్చర్య పోయింది....రామిగాడు!

"ఆ! నువ్వా! ఎంతపని చేశావు? ఇచ్చటికెలా వచ్చావు? అంటూ రామిగాడిని కౌగలించుకొని, "నిన్ను ఎంతో అన్యాయంచేసేను. క్షమించవూ?" అంది. రామిగాడు వెంటనే ఏమీ అనలేదు. శత్రువుమీద పగ సాధించి, తన అనూను రక్షించాననే సంతోషంలో వెంటనే నోరు విప్పలేకపోయాడు.

"చిన్నమ్మగారూ! మీరేం భయపడకండీ. నన్ను పోలీసులు ఎటానూ పట్టుకుంటారు. మీరు వేగం యింటికి పొండి. లేదా మీరూ చిక్కులోకి దిగాలి."

"బాను నిజమే. ఈ సంగతి బైటపడితే తన పరువూ, తండ్రి ప్రతిష్ఠ గంగపాలవుతాయి. అనూ రామిగాణ్ణి వదలలేక ఎలాగో సందు దాటిపోయింది. పోలీసులు వచ్చి రామిగాణ్ణి పట్టుకున్నారు.

అనూ మంచమెక్కి పోయింది. డాక్టర్ వస్తున్నాడు. మందు లిస్తున్నాడు. కాని, లాభం శూన్యం. అనూ చిక్కిపోయి శల్యమయింది. తలిదండ్రులకు మాత్రం కారణం తెలీలేదు.

కొద్దిరోజులు గడిచాయి. రాఘవరావుగారు పేపరు తిరగవేస్తూ "రామిగాడికి ఉరిశిక్ష విధించారట పాపం!" అన్నారు.

"ఆ! ఉరిశిక్ష-రామిగాడికి-నానుంచి ..." అంటూ అనూ పడిపోయింది. గుండె ఆగిపోయిందన్నారు డాక్టరు.

గొప్పంటి గుటు కాపాడి ఉరికంబానికి ఆహుతై తన ప్రాణాన్నయినా ఇస్తాను కాని అనూ బుఖంగా వుంటే అదే చాలునని కున్నా డా పల్లెటూరు రామిగాడు!

కాని అనూ మాత్రం ఏం సుఖపడిందని!!!

---

మద్రాసు, డిసెంబర్ 10 — చెన్నపురిలో ట్రిప్లికేను ప్రాంతంలో నివసించు బాలబాలికల కొరకు ప్రత్యేకంగా ఆంధ్ర బాలానంద సంఘాలను ఈ నెల 11 తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు డాక్టరు గిడుగు వెంకట సీతాపతిగారు ప్రారంభిస్తారు, మాజీ న్యాయమూర్తి శ్రీ పత్తిపాటి సత్యనారాయణరావుగారు అధ్యక్షత వహించెదరు.

ట్రిప్లికేను హిందూ హైస్కూలు భవనంలో జరిగే ఈ ఉత్సవానికి పిల్లలతో పాటు అందరూ రావచ్చు.

(3 వ పేజీ తరువాయి)

రెండవ బుక్కరాయలు, 1413 వరకు వీరి కుమారుడు ఒకటవ దేవరాయలు, 1419 వరకు వీరి పుత్రుడు వీరవిజయరాయలు, 1444 వరకు రెండవ దేవరాయలు, 1453 వరకు మల్లికార్జునరాయలు, 1469 వరకు రాజశేఖరరాయలు, 1471 వరకు ఒకటవ విరూపాక్షరాయలు, 1478 వరకు వీరి పుత్రుడు ప్రౌఢదేవరాయలు, అనువారలు క్రమముగ హంపీ విద్యానగర సామ్రాజ్యపాలనాధురీణులై గోవా పట్టంతో గూడ సింహళమువరకుగల దక్షిణ పథము నంతయు గొప్పగ పరిపాలించుచుండిరి.

ఈ ప్రౌఢ దేవరాయల కాలాన, మరల బహుమనీ రాజుల ఆలజడి, ఆటములు దక్షిణ పథమునకు తగుల బొద్దెను. ఈ తరిని గోవా పట్టణము నాక్రమించుకొనవలయునని, బహుమనీ రాజులైన "ఆదిల్లా" యనువాడు, "నిజాంషా" యనువాడు విశ్వప్రయత్నములు చేసిరి. కాని, ప్రౌఢ దేవరాయలు, వీరాదివీరుడుగాన, తురుష్కులు ఛాటికి యెదిరించి గోవాతో గూడ దక్షిణ భారతమంతయు చెక్కు చెదరకుండ నిల్పుకొన గలిగెను.

ఈ ప్రౌఢ దేవరాయల పాలన సమయములో విదేశీయులు చాలమంది వచ్చి హంపీ విద్యా నగరమును సందర్శించిరి. ఈ పట్టణ వైభవమును గొప్ప గొప్పగ దేశములకు వెదజల్లిరి. ఇట్లు తొలుత చూడవచ్చిన వార్లలో పోర్చుగీసులు ఒకరు. అనగ 1478 దేశ 1480 లో పోర్చుగీసువాడు "సెంట్ ఫ్రాన్సిస్ నికొలో కొంటి" యను వాడొకడు. వీడు ఈ పట్టణమును గాంచి ఆశ్చర్య పడెను. ప్రపంచములో నింత గొప్ప పట్టణము లేదనెను. ఎటుచూచినను పండ్రెండు మైళ్ళ చుట్టుకొంత 60 మైళ్ళ పైబడియున్న దనెను. ధాన్యరాసులవలె ధనరాసులు వీధులలో నుండుగుచూచి మురిసి పోయెను. ఇట్లు 1480 లో అనగా నేటికి 474 సంవత్సరముల క్రితమున్న విద్యా నగర వైభవమునకు మురిసి పోయిన వాడు పోర్చుగీసు దొర. "నికొలోకొంటి" వీని రిపోర్టుచూచిన, వీని యాశ్చర్యములు తెలియగలవు.

ఇట్లు ప్రౌఢ దేవరాయల కాలానికి హంపీ విద్యానగరము గొప్ప సామ్రాజ్యము. 1479 లో వీని పుత్రుడు రెండవ రాజశేఖరుడు వచ్చెను. వీనికాలాన బుక్కతీచులైన పోర్చుగీసులరాకకు ప్రారంభ మెక్కువాయెను. వీని యనంతరము వీని పుత్రుడు రెండవ విరూపాక్షరాయలు రాజాయెను. వీడు 1490 వరకు పాలించిన సంగమ వంశమైన హరిహర బుక్కరాయలకడపటిరాజు వీడునుకుమారుడు. శ్రీలోలుడు. రాజ్యపాలన కసమర్థుడు. త్రాగుబోతు. విలాసప్రియుడు. రోగిష్టి, అయినను మహా మంత్రులతోను, సర్వసేనానియగు సాళువ నరసరాయల సామర్థ్యముతోను, రాజ్యపాలనము నెట్టుకొని వచ్చుచుండగ, బహుమనీ రాజులు మొదలైన తురుష్క ప్రభువులు గోవా నాక్రమించుకొనిరి హరిహర బుక్కరాయల కాలాన స్వాధీనమైన, కదంబ రాజులదైన గోవా పట్టణము ఈ రెండవ విరూపాక్షరాజు కాలాన, మరల తురుష్కులకై వశమైనది. అనగ 1390 లో స్వాధీనపడి 1490 లో పోయినది. సుమారు నూరు సంవత్సరములకాలము అవిచ్ఛిన్నముగ హంపీ విద్యానగర, సంగమ రాజవంశీయుల పాలనక్రింద విద్యారణ్యుల మేధాశక్తితో నిలువగలిగి యుండునది. నాడు పోయిన గోవా నాటికిని, నేటికిని మనకు రాకుండా యున్నది.

ఇట్లు 1490 లో రెండవ విరూపాక్షరాయలు నశింప (సంగమవంశము పోయినది) సర్వసేనాని సాళువనరసరాయలు విద్యానగర సింహాసన మధిష్ఠించెను. వీడు చాలా సమర్థుడే. అయినను రాజ్యములో నల్లకిల్లోలములు, సామంతుల తిరుగుబాట్లు, తురుష్కుల పోరాటములు ఒకేతూరి వచ్చుటచే- వీనిని తొలగించుకొనుటలోనే కాలమంతయు సరిపోయి-పోయినగోవా జోలికి పోలేకపోయెను. సాళువాభ్యుదయ మనుగ్రంథములో వీని చరిత్ర తెలియగలదు :—

ఈ సాళువ నరసరాయలు పాలించు సమయములో ఆనగ 1498 జూన్ నెలలో పోర్చుగీసు రాజులు కింగ్ జాన్ అనువాడు మన దేశము గొప్పదనమును విని-వాస్కోడి గామా యనువానిని పంపించెను. ఈ గామా తొలుత మన దేశమునకువచ్చి కళ్ళికోట రాజు నాశ్రయించెను. రాజుకు, అనేకములైన విదేశ వస్తువులను బహుమానము లిచ్చుటచే రాజు వీనిని నమ్మి దగ్గరతీసెను. కాని కొన్నాళ్ళకే రాజునకు తిరుగుబాటెను. రాజు తెలుసుకొని దేశమునుండి తరుమగొట్టెను. ఇట్లు దేశద్రోహియైన వాస్కోడిగామా, వాని దేశమునకు వెళ్ళి మన నిరసంపదలు గొప్పగ వర్ణించి వాని రాజున కెరుకపఱచెను. ఆలోగా కింగ్ జాన్ పోయి డామాన్యుయల్ అనువాడు పాలకుడు. వీడు మనదేశ సౌకర్యమును ఆశింపవలెనను పూహతో "కాబ్రల్" యను వానిని పంపెను. వీడుగూడ కళ్ళికోటకే వచ్చి రాజాశ్రయముగొనెను. తొలుత రాజు తిరస్కరించినను, వీరి మాటలకు, బహుమానములకు, సలాములకు మురిసిపోయి తావిచ్చెను. ఈతరి జూచుకొని మరల వాస్కోడిగామా తరలి వచ్చెను. ఇట్లు రెండవతూరి గామా రావడములోనే దేశములో కొందరు వీనికి తిరుగబడిరి. సముద్ర ప్రాంతంలోని మన వారిని చాలా మందిని వీడు తన ఏరివారితో వంపించెను: నానా బాధలు పెట్టెను. కాని—వీనిని గూర్చి చారిత్రకులు గొప్పగ పొగడి ప్రానినందులకు మన మేమనవలయునో తెలియకున్నది. వీని దాటికి కళ్ళికోట రాజేమియు చేయజాలక పోయెను. వీని విరంగులు జూచి మనవారు భయపడిరి. ఇట్లు వీడు 1504 లో రెండవ తూరి భారత దేశమునకు వచ్చు సమయాన విద్యానగర రాజులలోమార్పులు, అల్లకల్లోలము సంగమ వంశ రాజులలోని రెండవ విరూపాక్షరాయలు పోయి సేనాధిపతి సాళువ నరసరాయలు రాజ్యాధిపతిగ రావడం సామంతుల తిరుగుబాటులచే సాళువనరసుడు పోర్చుగీసులైన బుక్కతీచు వాస్కోడిగామా జోలికి పోలేక పోయెను. వాస్కోడిగామాకు అదృష్టకాలము

ఇట్లు 1490 నుండి 1500 వరకు సాళువ నరసుడు పాలించు కాలాన గోవా పోగా, మరికొన్ని ప్రాంతములుగూడ పోయియుండినవి. వీని యనంతరము సేనాధిపతియైన తుళువ నరసరాయుడు (కృష్ణదేవరాయలతండ్రి) విజయనగర సామ్రాజ్యానికి రాజుగనవచ్చెను ఇతను పశ్చిమప్రాంతము జోలికేపోలేదు. వీని పిదప వీని కొడుకు వీరనరసింహరాయలు రాజ్యానికివచ్చెను. కాని త్వరలోనే పోవుటచే వీనితమ్ముడు శ్రీకృష్ణదేవరాయలు 1510 లో హంపీ విద్యానగర సింహాసనానికి రాజుగనవచ్చెను.

ఇతను రాజ్యానికి వచ్చుకాలానికే విద్యానగర సామ్రాజ్యము పుట్టి 175 సంవత్సరములైనది. ఎటుచూచిన నగరము 13 మైళ్ళు. 15 మంది రాజులు మారియుండిరి. ఈ కృష్ణరాయలు 16 వ వాడో లేక 17 వ రాజో అయినాడు. ఇతనికాలానికి హంపీ విద్యానగర వైభవము పాతికభాగము క్షీణించినదనే చెప్పవచ్చును. కాని చరిత్రకారులందరు నితనే గొప్పగ పాలించిన విద్యానగరరాజని పొగడివ్రాసిరి. ఎటులైననేమి. ఇతను దాసీ పుత్రుడని కొందరు-రాజపుత్రుడని కొందరు తలంచుటచేతను, దేశములో నలువైపుల, సామంతులు మొదలయినవారు సమయ మెచూచి తరుగబడుచుండిరి. ప్రక్కలో బల్లెమువలె బీజాపూర్ సుల్తాన్ తలయెత్తియుండెను. తూర్పున గజపతులు బలవంతులై తురుమకొనివచ్చుచుండిరి. నలువైపుల యుద్ధజ్వాలలు ఆక్రమించుకొని వచ్చుచుండెను. బాల్యమునుండి పోషకుడై-రాజ్యపాలన కాలానికి మంత్రిగా నున్న తిమ్మరుసు మేధాసంపత్తితోనూ-రాజకీయ చతురతతో-రాజ్య పాలన జరిగి పోవుచుండెను.

ఈ లోగా బహుమనీ రాజులనుండి బీజాపూర్ స